నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 4 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 4, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES




రాష్ట్రంలోనే 85,576 అత్యధిక మెజారిటీ సాధించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్



ముషీరాబాద్ నియోజకవర్గంలో భారీ గులాబీ జెండాతో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

# గ్రేటర్ గులాబీదే

## గ్రేటర్ హైదరాబాద్‌లో అతిపెద్ద పార్టీగా బీఆర్ఎస్

- మల్కాజిగిరి జిల్లాలో గులాబీ పార్టీ క్లీన్ స్వీప్
- 7 స్థానాలతో పట్టు నిలుపుకున్న ఎంఐఎం
- గోషామహల్‌ను మళ్లీ దక్కించుకున్న బీజేపీ
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు రికార్డు మెజారిటీ
- చేవెళ్ల ఎమ్మెల్యేకు అత్యల్ప మెజారిటీ



విజయ సంకేతం చూపుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మహానగరంలో** బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను సాధించింది. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి (చేవెళ్లతో పాటు జీహెచ్ఎంసీ పరిధిలో) మొత్తం 25 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో 17 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజేతలుగా నిలిచారు. ఎంఐఎం 7 స్థానాల్లో గెలిచి తన పట్టు నిలుపుకున్నది. ఇక గోషామహల్ నియోజకవర్గాన్ని మరోసారి బీజేపీ దక్కించుకున్నది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేసింది. జిల్లాలో ఉన్న మొత్తం 5 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే విజేతలుగా నిలిచారు. ఇదిలా ఉంటే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ 85, 576 ఓట్ల మెజారిటీ సాధించి రికార్డు సృష్టించారు. ఈ శాసన సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌దే కావడం విశేషం. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు అత్యల్ప మెజారిటీ వచ్చింది. ఆయన తన సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 268 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

- సిటీబ్యూరో, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ)

లోపలి పేజీల్లో..



రిటర్నింగ్ అధికారి నుంచి సర్టిఫికెట్ అందుకుంటున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి



సనత్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందాక విజయోత్సవ ర్యాలీలో తలసాని